# జీహెచ్ఎంసి పరిధిలోని గృహ అవసర వినియోగదారులు నెలకు 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకం కోసం నమోదు చేసుకోండి

## Questions & Answers

**1Q. జీహెచ్ఎంసి పరిధిలోని గృహ అవసర(Domestic connections) వినియోగదారులకు నెలకు 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకాన్ని ప్రభుత్వం ఎప్పుడు ప్రకటించింది?**

**A:**

1. జీహెచ్ఎంసి పరిధిలోని గృహ అవసర (Domestic Connections) వినియోగదారులకు నెలకు 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకాన్ని ప్రభుత్వం 2020 డిశంబర్ నుండి అమలు చేస్తున్న ది.
2. ఈ పథకాన్ని ఫిబ్రవరి 2022 నుండి కంటోన్మెంట్ ఏరియాలో నివసిస్తున్న నీటి వినియోగదారులకు కూడా ప్రభుత్వం విస్తరించింది.

**2Q. జి.హెచ్.ఎం.సి పరిధిలో అమలయ్యే ఈ పథకం కింద అసలు ఎంత మంది అర్హులు ఉన్నారు..? ఎంతమంది ఇప్పటికి ఆధార్ కార్డుల నమోదు, కొత్త మీటర్లను బిగించుకోవడం తదితర ప్రక్రియలను పూర్తి చేసుకున్నారు..?**

**A.** జి.హెచ్.ఎం.సి పరిధిలో బస్తీల్లో నివసిస్తున్న వారితో పాటుగా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న గృహ వినియోగదారుల్లో ఈ పథకం కింద 9 లక్షల 58 వేల మంది అర్హులు అని గుర్తించగా వీరిలో 60.1 శాతం మంది అంటే, 5 లక్షల 76 వేల మంది 12 డిశంబర్ 2022 నాటికి 20 వేల ఉచిత నీటి పథకం కింద నమోదు చేసుకుని ప్రయోజనం పొందుతున్నారు. మొత్తం 17. 87 లక్షల కుటుంబాలకు గాను, 11.18 లక్షల కుటుంబాలు నెలకు ఈ పథకం కింద లబ్ది పొందుతున్నారు. పథకం ప్రారంభించిన 2020 డిసెంబర్ నుండి జనవరి 2022 వరకు ఆధార్ కార్డుల నమోదు, పనిచేసే మీటర్లను బిగించుకోవడం, ప్రజల్లో ఇందుకోసం అవగాహన కల్పించడం తదితర ప్రక్రియల వలన నవంబర్, 2022 నాటికి ప్రభుత్వం ప్రజలకు 707.03 కోట్ల రూపాయలను రిబేట్ ఇచ్చినట్లయింది.

P.T.O

**Q3. ఉచిత నీటి పథకం కంటోన్మెంట్ ప్రాంతానికి కూడా విస్తరించారని అన్నారుగదా..ఎంతమంది ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు ?**

A. కంటోన్మెంట్ ప్రాంతంలో కూడా 31,580 మంది అర్హులకు గాను, 21,800 మంది, అంటే 69 శాతం మంది 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకం కింద ప్రయోజనం పొందుతున్నారు.

**Q4. 20 వేల లీటర్ల ఉచిత నీటి పథకానికి ఎవరు అర్హులు?**

A. GHMC పరిధిలో నివసిస్తున్న ...

i. బస్తీలో నివసిస్తున్న గృహ అవసర వినియోగదారులు (Slum Area),

ii. జీహెచ్ఎంసి పరిధిలో నివసిస్తున్న గృహ అవసర వినియోగదారులు (Domestic),

iii. అపార్ట్ మెంట్ వినియోగదారులు,

iv. కాలనీ వినియోగదారులు,

v. బల్క్ కనెక్షన్ వినియోగదారులు.

**Q5. ప్రభుత్వం ప్రకటించిన నెలకు 20 వేల లీటర్లు ఉచితంగా పొందాలంటే ఏం చేయాలి...?**

A.

1. ఇందుకోసం మీ ఆధార్ కార్డు ను మీ వాటర్ కనెక్షన్ CAN నంబర్ తో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.
2. వాటర్ మీటర్ లేక పోతే కొత్త మీటర్లను ఏర్పాటు చేసుకోవాలి.
3. పని చేయని వాటర్ మీటర్లు వున్నట్లయితే కొత్త మీటర్లను ఏర్పాటు చేసుకోవాలి.
4. సెప్టెంబర్ 2012 తర్వాత కొత్త నల్లా కనెక్షన్ తీసుకున్నవారు తప్పని సరిగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (OC) సమర్పించాలి.
5. అపార్ట్ మెంటు / బల్క్ కనెక్షన్ వాసులు ఆయా ఆధార్ తో పాటు PTIN ను కూడా అనుసంధానం చేయాలి.
6. అపార్ట్ మెంట్ / గృహ వినియోగదారునికి ఇతర గృహ కనెక్షన్ ఉన్నచో

P.T.O

కిరాయిదారుని ఆధార్ అనుసంధానం చేయవచ్చును

7. బస్తి వాసులు కేవలం తమ ఆధార్ అనుసంధానం చేసుకుంటే సరిపోతుంది, వారికి వాటర్ మీటర్ అవసరం లేదు.

**Q6. ప్రాసెస్ ఏమిటి? ఇందుకోసం ఎవరిని సంప్రదించాలి ?**

A. ఇది చాలా సులువైన విధానం. ఇందుకోసం మీకు సమీపం లోని మీ-సేవా (Mee-Seva) కేంద్రంలో మీ క్యాన్ (CAN) వివరాలు తో పాటు మీ ఆధార్ కార్డు వివరాలు చెపితే సరిపోతుంది లేదంటే www.hyderabadwater.gov.in వెబ్ సైట్ చూడండి. ఇవేవీ వీలు కానప్పుడు మీ ఏరియా లోని వాటర్ బోర్డు మేనేజర్ ను కానీ, లేదా సమీపంలోని వాటర్ బోర్డు కార్యాలయాన్ని సందర్శిస్తే వారు ఈ పనులు చేసిపెడతారు.

**Q7. పథకం ప్రారంభమయిన ఇన్ని రోజుల తరువాత మాకు ఉచిత నీటి పథకం పొందే అర్హత ఉంటుందా..?**

A. తప్పకుండా ఉంటుంది. ఈ విషయంలో గతంలో రెండుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఇంకా ఎంతోమంది డొమెస్టిక్ వినియోగదారులు తమ ఆధార్ కార్డులతో క్యాన్ నంబర్లను అనుసంధానం చేసుకోలేదు. గతంలో మా మేనేజర్లు, లైన్ మెన్ లు, వాటర్ బోర్డు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ విషయమై వినియోగదారులతో మాట్లాడటం జరిగింది. కొంతమంది వినియోగదారులు అందుబాటులో లేకపోవడం, ఆధార్ కార్డులు సమయానికి దొరకక పోవడం, క్యాన్ నంబర్లు తెలియకపోవడం జరిగాయి కాబట్టి ఇప్పటికైనా వివరాలు సమర్పిస్తే తప్పనిసరిగా ప్రయోజనం ఉంటుంది.

నెలకు 20 వేల ఉచిత నీటి పథకం ఇంకా నమోదు చేసుకొని వాటర్ బోర్డు వినియోగరులు ప్రస్తుతం కూడా సుమారు మూడువేల మంది ప్రతిరోజు మీ సేవా కేంద్రం ద్వారా లేదా , హెచ్.ఎం.డబ్ల్యూ ఎస్.ఎస్. బి (వాటర్ బోర్డు) వెబ్ సైట్ ల ద్వారా నమోదు చేసుకొంటూనే వున్నారు. ఈ సౌకర్యాలతో పాటుగా, వాటర్ బోర్డు ఉద్యోగులు ఇప్పటికీ

రిజిస్టర్ చేసుకోకుండా వున్న వినియోగదారులు ఎవరైనా సంప్రదిస్తే వారి ఇళ్లకు వెళ్లి ఆధార్ కార్డు నమోదు తదితర ప్రక్రియలు చేస్తూనే వున్నారు.

**Q8. ఇప్పటికిపుడు ఆధార్ కార్డు వివరాలు, క్యాన్ వివరాలు సమర్పిస్తే మాకు పథకం ప్రకటించినప్పటినుండి ప్రయోజనం ఉంటుందా..? లేక ఎప్పటి నుండి వర్తిస్తుంది?**

A. ఆలా కుదరదు. మీరు ఏ రోజున మీ ఆధార్ కార్డుతో,మీ క్యాన్ నంబర్ అనుసంధానం చేసుకుంటారో ఆ రోజు నుండి మాత్రమే మీకు నెలకు 20 వేల లీటర్లు ఉచితంగా పొందే అర్హత ఉంటుంది. ఆధార్ అనుసంధానం చేయక ముందు ఉన్న పాత బకాయిలు తప్పకుండా చెల్లించాలి.

**Q9. బస్తీల్లో నివసిస్తున్న వారికి ఈ ప్రయోజనం ఉంటుందా..?**

A. నగరంలో వేలాది కుటుంబాలు బస్తీల్లో నివసిస్తుంటారు. వారందరు ఈ పథకం పొందుటకు కేవలం తమ ఆధార్ ను అనుసంధానం చేస్తే సరిపోతుంది. ఇతర ఏ అధరాలు సమర్పించాల్సిన అవసరం లేదు. వారందరికీ ఈ పథకం పూర్తిగా వర్తిస్తుంది. నెలకు 20 వేల లీటర్లు ఉచితంగా వారు పొందవచ్చును.

**Q10. అర్హులు కానివారు ఎవరు ?**

A.
i. వాణిజ్య (Commercial) వినియోగదారులు (స్కూల్స్, షాప్స్, మాల్స్, హోటల్స్, సినిమా థియేటర్స్, హాస్పిటల్స్ ఇంకా ఇతర వ్యాపార వాణిజ్య సంబంధిత)

ii. రెండవ నల్లా కనెక్షన్ ఉన్న వారు. (ఒక ఆధార్ కేవలం ఒకే నల్లా కనెక్షన్ తో అనుసంధించ బడుతుంది.

iii. ఓఆర్ఆర్ పరిధిలో నివసించే గృహ వినియోగదారులు, అపార్ట్ మెంట్ వాసులు, వాణిజ్య వినియోగదారులు, బల్క్ వినియోగదారులు లకు వర్తించదు. వారు ఈ అర్హులు కారు."

P.T.O

**Q11. ఏపైనా ఇతర సందేహాలు ఉన్నాయా?**

i. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ మార్పు కొరకు ..

ii. పేరులో దిద్దుబాటు చర్యలు లేదా పేరు మార్పు కొరకు

iii. చిరునామాలో మార్పులు